ప్రజాశక్తి

శుక్రవారం 26 జనవరి 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా







కార్యక్రమంలో మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

వైసిపికి వసంత షాక్?

టిడిపి నుండి మైలవరం నుండే పోటీ !!



ప్రజాశక్తి - మైలవరం : వైసిపికి మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ ఝలక్ ఇవ్వనున్నట్లు నియోజకవర్గవ్యాప్తంగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఒకటి రెండు రోజుల్లో ఆయన వైసిపికి చెందిన మరో అసంతృప్తి నేత, పెనమలూరు ఎంఎల్ఎ కొలుసు పార్థసారధితో కలిసి హైదరాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలుస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. నందిగామకు చెందిన వసంత వెంకట కష్ణ ప్రసాద్ 2019 ఎన్నికలకు 6 నెలలు ముందుగా మైలవరం వైసిపి ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుపై 12 వేలకు పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. అయితే వసంత గత రెండేళ్లుగా వైసిపి అధిష్టానంపై తన అసంతృప్తిని అనేకసార్లు వెళ్లగక్కారు. వసంత తండ్రి, మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు కూడా వైసిపి అధిష్టానంపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. అనంతరం వసంత అధిష్టానం వద్దకు వెళ్లి సర్ది చెప్పుకున్నారు. గత రెండేళ్లుగా పెడన ఎంఎల్ఎ, జిల్లా మంత్రి అయిన జోగి రమేష్ వచ్చే ఎన్నికల్లో పోటీకి మైలవరం సీటుపై కన్నేశారు. మరోవైపు గొల్లపూడికే చెందిన ఎంఎల్‌సి తలసిల రఘురాం కూడా మైలవరం సీటు ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వారిద్దరూ వసంతను మైలవరం నుంచి పంపేయాలనే ఉద్దేశంతో ఆయన పనులకు సంబంధించి బిల్లులు, అభివద్ధి పనుల విషయంలో అడ్డుపడ్డారని ప్రచారం సాగింది. దీంతో వసంత అలకపూనినట్లు ప్రచారం సాగింది. రెండు పర్యాయాలు సజ్జన వద్ద వీరి మధ్య పంచాయితీ జరిగింది. అనంతరం ఎవరు పని వారు చేసుకుంటూ ముందుకు వెళ్లారు. అయితే మళ్లీ ఎంఎల్ఎ వసంతకు వారిద్దరూ అడ్డుపడటంతో చేసేదేమీ లేక వసంత అంటీముట్టనట్లుగా ఉంటున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన ఇటీవల తాను రాజకీయాల నుండి తప్పుకొని వ్యాపారాలు చూసుకుంటానని ప్రకటించారు. అయితే టిడిపి తరపున గుంటూరు జిల్లాలో ఎక్కడో ఒక చోట సీటుకోసం ప్రయత్నిస్తున్నారని, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని కలిసి ఎంఎల్ఎ సీటు కోసం మంతనాలు జరిపారని విస్తృతంగా ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి వచ్చే (మిగతా 6లో)

విజయవాడ అభివృద్ధిపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదు

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల ● సెంట్రల్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసిపి నూతన కార్యాలయాన్ని సింగ్‌నగర్‌లో పలువురు ప్రజాప్రతినిధులు, ఆ పార్టీ నేతల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ విజయవాడను చంద్రబాబు ఎందుకు అభివద్ధి చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. గుంటూరు, విజయవాడ నగరాలకు చంద్రబాబు ఉరి (మిగతా 6లో)

డాక్టర్ దుట్టాను కలిసిన షర్మిల



దుట్టా కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న షర్మిల

ప్రజాశక్తి - హనుమాన్‌జంక్షన్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గురువారం హనుమాన్ జంక్షన్ వచ్చారు. ఉభయ గోదావరి జిల్లాల పర్యటన ముగించుకుని విజయవాడ వెళుతున్న ఆమె మార్గమధ్యంలో హనుమాన్ జంక్షన్లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి సన్నిహితుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దుట్టా రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దుట్టా కుటుంబసభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. డాక్టర్ దుట్టాకు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తనకు అండగా నిలవాలని దుట్టాను కోరినట్లు చెప్పారు. వైఎస్ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగానే ఉంటామని ఆయన బదిలిచ్చినట్లు ప్రకటించారు. దుట్టా మాట్లాడుతూ వైఎస్ఆర్ కుమార్తెగా షర్మిల తనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం తాను ఏ రాజకీయ పార్టీలో కొనసాగడంలేదన్నారు. వైద్య వృత్తిని చేసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఏ పార్టీ తరపున పని చేస్తానో లేదో అన్న ప్రశ్నకు కాలమే సమాధానం చెబుతుందని వ్యాఖ్యానించారు. షర్మిల వెంట మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు, మాజీమంత్రి రఘువీరారెడ్డి, ఎపిసిసిపి మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఎపి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ ఉన్నారు. ముందుగా దుట్టా నివాసంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి షర్మిల పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వార్త మెయిన్‌లో



గుడివాడ రూరల్ మండలం ముదినేపల్లి రోడ్డులో చౌటుపల్లి వద్ద స్వాధీనం చేసుకున్న రూ.61 లక్షల నగదు

ఆధారాల్లేని రూ.1.37 కోట్లు స్వాధీనం

నాలుగు చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీల్లో గుర్తింపు



వెలగపూడిలో అమరావతి రైతుల సమర శంఖారావం సభలో మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

రాజధానిపై బిజెపి, వైసిపి ముద్దాయిలే

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలి
- అమరావతి రైతుల సమర శంఖారావం సభలో వక్తలు
- రాజధానిలో 1500వ రోజు వినూత్న కార్యక్రమాలు

వార్త మెయిన్‌లో

గవర్నర్ చేతులమీదుగా కలెక్టర్ డిల్లీరావుకు పురస్కారం

ప్రజాశక్తి - విజయవాడ : తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో స్వచ్ఛమైన, ఆరోగ్యకర ఓటర్ల జాబితా రూపకల్పనలో, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల్లో విశిష్ట సేవలందించిన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ (మిగతా 6లో)



గవర్నరు నజీర్ నుండి పురస్కారం అందుకుంటున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు



హరికథా కళాకారిణిగా ఘనమైన కీర్తి

మచిలీపట్నం వాసి ఉమామహేశ్వరికి పద్మశ్రీ

(పూర్తి వివరాలు లోపలి పేజీలో)

ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో
28న చిత్ర కళా ప్రదర్శన



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక నిర్వాహకులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన చిత్రకళా ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఫోరం ఫర్ ఆర్టిస్ట్ అధ్యక్షులు సునీల్ కుమార్ తెలిపారు. నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో గురువారం చిత్ర కళా ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ చిత్రకారులు చిత్ర కళా తపస్వి వేముల కామేశ్వరరావు శత వసంతాలు సందర్భంగా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం బాలోత్సవ్ భవన్ నందు ఉదయం 10 గంటలకు చిత్ర ప్రదర్శన ప్రారంభమవుతుందని అన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ఎంబివికె మూడవ అంతస్తు నందు చిత్రలేఖనం పోటీలు జరుగుతాయని సాయంత్రం ఆరు గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవంఉంటుందని తెలిపారు. చిత్ర కళా ప్రదర్శనకు సంబంధించి వేముల కామేశ్వరరావు గీసిన చిత్రాలతో ఉంటుందన్నారు. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు ప్రారంభిస్తారన్నారు. అతిథులుగా మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఇన్‌ఛార్జి బి.ఆర్. తులసీరావు, యంగ్ ఇండియన్స్ అమరావతి చాప్టర్ ఇన్‌ఛార్జి డాక్టర్ భువన్ చంద్, ఇన్నర్ వీల్ క్లబ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు హరిత చౌదరి పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఉపాధ్యక్షుల గిరిధర్ అరసవల్లి, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్ మహిళా విభాగం ఇన్‌ఛార్జి సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రావన్ కుమార్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి మాజీ సర్పంచ్ మోహన్‌రావు వర్ధంతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సిపిఎం కొండపల్లి మాజీ సర్పంచ్, మైలవరం సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ మోహన్‌రావు 51వ వర్ధంతి కార్యక్రమం కొండపల్లిలోని మోహన్‌రావునగర్‌లో గురువారం నిర్వహించారు.



ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రమశిక్షణతో పాలన ఆయన చేశారన్నారు. పరిశ్రమల అభివృద్ధి కోసం, మంచినీటి సరఫరా ప్రజలకు అందించటంలో కీలకపాత్ర పోషించారన్నారు. నేటికీ ఆయన చేసిన ప్రజాసేవ, పార్టీ కార్యక్రమాల్లో ఆయన చూపిన చొరవ ప్రజలలో నిలిచి ఉండటం గొప్ప విషయం అని కొనియాడారు. సిపిఎం కొండపల్లి కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ కొండపల్లి గ్రామ అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి కోసం మోహనరావు పాటు పడ్డారన్నారు. మంచినీటి సరఫరా విధానం అందుబాటులోకి వచ్చింది ఆయన సర్పంచ్‌గా ఉన్నప్పుడేనన్నారు. తొలుత కుమారుడు డాక్టర్ సీతారామారావు, మనువడు డాక్టర్ రత్నమోహన్ కుటుంబ సభ్యులు మోహనరావుకు నివాళులర్పించారు. అనంతరం కొండపల్లి బాలికల పాఠశాల, ఇబ్రహీంపట్నం పాఠశాల, డివివి పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇర్లా కొండలరావు, పాటల శ్రీను, పాపయ్య, ఫీరా సాహెబ్, కృపరావు, వీరయ్య, శ్రీధర్, హరి, కరుణా, దుర్గా, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లిలో రైతు సదస్సు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని పోచంపల్లి గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో భాగంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలనను కెవికె ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డా ఎస్.కృష్ణంరాజు, గ్రామ నాయకులు బి నాగిరెడ్డి, కళాశాల ప్రతినిధి డా అర్ బాలమురళిధర్ నాయక్, ఎన్ఎస్ఎస్‌పిఓ డా.కె విజయ్ ప్రకాష్ రిబ్బన్ చెసి కట్ ప్రదర్శనలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు చూసి రైతులు కుడా పాటించాలని తెలిపారు.కృష్ణంరాజు మాట్లాడుతూ కృషి విజ్ఞాన సేవలను రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె కె శాస్త్రవేత్తలు పి ఎన్ శివప్రసాదు, కె లక్ష్మి కళ, ఎన్ రాజశేఖర్, ఐ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



పశ్చిమలో వైసిపి ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-భవానీపురం: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ ఆసీఫ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి గిఫ్ట్‌గా అందించాలని వైసిపి గుంటూరు, కృష్ణా జిల్లాల కో- ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి తెలిపారు. గురువారం సితార సెంటర్‌లో గల ఎన్. కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనం సభ జరిగింది. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళన సభకు ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌సిపి గుంటూరు, కృష్ణా జిల్లాల కో-ఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, విజయవాడ ఎం.పి. కేశినేని శ్రీనివాస్ (నాని), పశ్చిమ ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, తూర్పు ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు. తొలుతగా రాజశేఖర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ ఇలా అందరికీ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే వైసిపి ప్రభుత్వ విజయానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా సిద్ధం అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ గౌస్ మొహిద్దీన్, తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఐదో రోజుకు ఆట-పాట-మాట

ప్రజాశక్తి-విజయవాడ: సోషలిస్టు వ్యవస్థాపకులు లెనిన్ శతవర్ధంతి కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ లెనిన్ విగ్రహం వద్ద ఐదవ రోజు గురువారం ఆట-పాట-మాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు వడ్డమూడి పద్మా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ ఆనాటి రష్యా విప్లవోద్యమం విముక్తి కావాలంటే స్త్రీలు ఆవశ్యకతను గుర్తించి, వారిని ఉద్యమంలో ముందుకు నడిపిన మహోన్నత నేత లెనిన్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకనుగుణంగా ఈ దేశంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమాల్లో స్త్రీలకు సముచిత స్థానం కల్పించి, అన్ని రకాలుగా ప్రోత్సహించినప్పుడే లెనిన్‌కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ సోవియట్ కమ్యూనిస్టు ఉద్యమంలో మహిళల భాగస్వామ్యం గుర్తించడం, వారిని ముందుకు నడిపించి విప్లవం జయప్రదం అయ్యే దానిలో లెనిన్ అద్వితీయమైన పాత్ర పోషించారని అన్నారు. కార్మికవర్గ విముక్తియే ఎజెండాగా చేసుకొని, ఉద్యమంలో మహిళలను భాగస్వామ్యం చేసుకోకపోతే విప్లవం విజయవంతం కాదని తొలుత లెనిన్ గుర్తించారన్నారు. మహిళల శ్రమకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారన్నారు. అలాగే లెనిన్ భార్య కృపస్కయ కూడా కార్మికవాడల్లోకి వెళ్లి కార్మికుల్లో, మహిళల్లో రాజకీయ అధ్యయనం, దాని ప్రాముఖ్యత వివరిస్తూనే వారిని రాజకీయ చర్చల్లో పాల్గొనేటట్లు చేసేవారని గుర్తు చేశారు. అమరావతి రాజధాని కోసం మహిళలు 1500 రోజుల నుంచి పోరాడటం, కుప్పంలో టెక్స్‌టైల్ పరిశ్రమలో వారి సమస్యల పరిష్కారానికి వేలాది మంది మహిళలు రోడ్డుమీదకు రావడం, పిఎఫ్ సాధన కోసం బెంగుళూరులో మహిళలే పోరాటంలోకి రావడాన్ని, ఇదే రీతిలో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న అనేక ఉద్యమాలను పరిశీలిస్తే...ఉద్యమాల్లో భుజం భుజం కలిపి పోరాడటంలో మహిళల పాత్ర పెరుగుతుందని గుర్తించాల్సిన అవసరం


మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ఎంతైనా ఉందన్నారు. మతోన్మాద బిజెపి-మోడీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలు, మత మారణహోమాలను పరిశీలిస్తే...మరలా మూడవ సారి బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఊహకోతల పర్వం జరిగే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రమాదం నుంచి బయటపడాలంటే కార్మిక, కర్షక, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాల్సి ఉందన్నారు. పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పద్మ మాట్లాడుతూ...సోవియట్ రష్యా విప్లవం విముక్తి కావడంలో స్త్రీల పాత్రను లెనిన్ తొలుత గుర్తించారని అన్నారు. దేశంలోని మతోన్మాద బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, పోరాడాల్సి ఉందన్నారు. పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్‌కుమార్, సీనియర్ గాయకులు ఎ జగన్, ఎపిపిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు పి చంద్రానాయక్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి అప్పన్న, గాయకులు ఆర్ పిచ్చయ్య, శర్మ, భాషా, సుదర్శన్‌రాజు తదితరులు పలు విప్లవగేయాలను ఆలపించారు. ముఖ్యఅతిథులకు శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు కమ్యూనిస్టు ప్రణాళిక బుక్స్‌ను కానుకగా పంపిణీ చేశారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ లక్ష్మయ్య, మనోహర్‌నాయుడు, బుడ్డిగ జమీందార్, గోళ్ల నారాయణరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-మైలవరం

మనస్పర్ధలు రావడంతో ఉరి వేసుకొని మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మైలవరం దేవుని చెరువుకు చెందిన చాలీ యంపరంబిల్ సురభి (25) తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో మహిళ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుంది. సురభి తనతో పాటు చదువుకున్న నూజివీడు మండలంలో ఓ గ్రామానికి చెందిన యువకుడితో ప్రేమ వ్యవహారం నడుస్తుంది. సురభిపై ప్రియుడికి అనుమానం ఉండటంతో ఇరువురి మధ్య మనస్పర్ధలు వచ్చాయి. బుధవారం విధులు ముగించుకుని మైలవరంలోని ఇంటికి చేరుకున్న సురభి రాత్రి సమయంలో అతనితో ఫోన్లో మాట్లాడగా ఇద్దరి మధ్య గొడవకు దారితీసింది. అనంతరం సురభి ఫ్యాన్‌కు ఉరేసుకొని చనిపోయింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

తిరుపతమ్మ హుండీల ఆదాయం రూ.1.21 కోట్లు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారు కు భక్తులచే సమర్పించిన హుండీలు ద్వారా 1,21,59,030 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె రమేష్ నాయుడు తెలిపారు. ఆలయంలోని హుండీలు లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ లెక్కింపులో సాధారణ హుండీలు ద్వారా 1,12,37,812 రూపాయలు, అన్నదానం హుండీలు ద్వారా 9,21,222 రూపాయల ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. అలాగే 0.037 గ్రాముల బంగారం, 0.720 గ్రాముల వెండి మరియు 80 అమెరికా డాలర్స్, 50 ఆస్ట్రేలియా డాలర్స్ వచ్చాయని తెలిపారు. ఈ ఆదాయం మొత్తం 117 రోజులు వ్యవధిలో అమ్మవారికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జగ్గయ్యపేట గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి జయ ప్రకాష్ బాబు, పాలక మండలి సభ్యులు, సిబ్బంది యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



జాతీయ ఓటరు దినోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఓటు హక్కు వినియోగించుకోవటం ద్వారానే ప్రజాస్వామ్యం పరిరక్షణ సాధ్యమవుతుందని నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ డి.వెంకటలక్ష్మి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని వేడుకలను గురువారం కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **వీరులపాడు:** జుజ్జూరు మండల కేంద్రంలో గ్రామ సచివాలయం కార్యాలయంలో గురువారం సీనియర్ సిటిజన్ ఓటర్లకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆశా నాయక్, గ్రామ సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ భవిరిశెట్టి లక్ష్మి పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక ఎల్వీఆర్ సీతా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె హరినాథ్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శివ హరిప్రసాద్ పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** గండ్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీనియర్ సిటిజన్లు మైనేని కృష్ణయ్య, భద్రమ్మ, రాధమ్మలను దుశ్శాలువాతో సత్కరించారు. **నందిగామ:** నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్‌డిఒ సాయిబాబు జాతీయ ఓటర్ల దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహశీల్దారు నరసింహారావు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుశీలరావు సన్మానించారు. **వత్సవాయి:** మండలంలోని చిన్న మోదుగపల్లి ఎంపీపీ పాఠశాలలో ఓటు హక్కు వినియోగంపై హెచ్ఎం వై.మల్లేష్‌రావు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. **ఇబ్రహీంపట్నం:** జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రాంగణంలో జాతీయ ఓటర్ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జాఫర్ సాదిక్ పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష సేవల్లో 'కృష్ణా'కు మొదటి స్థానం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఓపి వైద్య సేవలు అందించడంలో మొదటి స్థానంలో, ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పనలో జిల్లా రెండో స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ పి రాజబాబు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ తదితర అంశాలపై సమీక్షించారు.కలెక్టర్ బంగ్లా నుండి కలెక్టర్ సిఎస్ గారి విసిలో పాల్గొన్నారు. జిల్లాలో రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ప్రగతికి సంబంధించి జిల్లాలో ఇప్పటిదాకా 95 క్యాంపులు నిర్వహించగా 45,204 మందికి ఓపీలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక్కో క్యాంపులో సరాసరి ఓపి 476 మందితో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఏడాది 68 లక్షల పని దినాలు కల్పించే లక్ష్యంతో ఇప్పటివరకు 66.36 లక్షల పని దినాలు కల్పించి జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. డిఆర్ఓ పెద్ది రోజా, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఆసరా' చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- గూడూరు : గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము, జెడ్పి ఛైర్మన్ ఉప్పాల హారిక ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైయస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, డ్వాక్రా మహిళలు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటేసుకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి :మండల పరిధిలోని నడకుదురు పంచాయతీ శివారు నిమ్మగడ్డకు చెందిన కమ్యూనిస్టు పార్టీ అభిమాని మాతంగి కోటేసు(76) అనారోగ్య కారణంతో బుధవారం రాత్రి స్వగృహంలో మృతి చెందారు. ఆయనకు కుమారుడు కుమార్తె కలరు. మాతంగి కోటేసు పార్థీవ దేహాన్ని సిపిఎం నాయకులు మహమ్మద్ కరీముల్లా, కుంపటి బాబురావు, మాతంగి లక్ష్మయ్య మాతంగి గంగయ్యసందర్శించి నివాళు లర్పించారు. కృష్ణాజిల్లా సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు అడ్డాడ ప్రసాద్, జిల్లా నాయకులు గుత్తికొండ రాము, శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు.

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు నిల్



రహదారి సౌకర్యం లేని జగనన్న ఇళ్ల కాలనీలు

ప్రజాశక్తి-కోడూరు : విద్యుత్ సరఫరా కూడా అందని జగనన్నకాలనీలో ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్లు ఎందుకు అని కోడూరు మండల ఇళ్ల లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు రహదారి మార్గం లేదు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసిన వాటికి సప్లై ఇవ్వలేదు, అప్పులు చేసి లక్షల ఖర్చు పెట్టి ఇల్లు నిర్మించుకుంటే ఆ ఇంటికి వెళ్ళడానికి కనీసం సరైన మట్టి రోడ్డు కూడా లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. కోడూరు మండల వ్యాప్తంగా 15 లేవుట్లలో 793 ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కనీసం ఒక్క లేఔట్ లో కూడా మౌలిక వసతులు అందుబాటులో లేవు. మండలాధికారులకు, ప్రజాప్రతి నిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోడూరు మండలంలో ప్రధాన లేఅవుట్ అయినా నరసింహపురం రోడ్డులో 70, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర గల 80 మంది లబ్ధిదారులు ఈ లేఅవుట్‌లో కూడా మౌలిక వసతులు లేకపోవడంతో లక్షలు అప్పులు తెచ్చి ఇల్లు నిర్మించుకున్నాం అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుని జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుకుంటున్నారు.

పోలీసుల ఆర్థిక వితరణ

ప్రజాశక్తి -అవనిగడ్డ (మొవ్వ) : కూచిపూడి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి తోటి ఉద్యోగులు ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కూచిపూడి ఎస్సై డి సందీప్, స్టేషన్లో పనిచేసే సిబ్బంది కలసి సేకరించిన నిధులు 35 వేల రూపాయలు ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన మేడూరి జస్వంత్‌రావు కుటుంబానికి గురువారం అందచేశారు.

కొండాలమ్మ దేవస్థానంలో చండీహోమం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద గురువారం చండీహోమం నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. పుష్య మాస పౌర్ణమి సందర్భంగా ఈ చండీ హోమం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ శేషం వీర వెంకట కష్ణ మూర్తి దంపతులు, సభ్యులు కొమ్మనబోయిన రవిశంకర్ దంపతులు, బాడిగ లీల సౌజన్య, యాత్రికులు పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం లిగొట్టుముక్కల గ్రామంలో గురువారం గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివద్ధి.. అని గత పాలకుల మాదిరిగా మాటల్లో చెప్పకుండా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతల్లో చూపుతు న్నారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందజేస్తూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యపాలనను సాకారం చేస్తూన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ సంక్షేమ పాలనతో యావత్తు దేశం రాష్ట్రం వైపు చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుదే అక్కారావు, తంగెళ్లమూడి రామారావు పాల్గొన్నారు.



బ్యాంకులో బంగారం జమ

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంకు వచ్చిన భక్తులు సమర్పించిన బంగారం ఇప్పుడు వరకు బ్యాంక్ లాకర్లో ఉంచేవారు. ఈ విధంగా ఉన్న మొత్తం బంగారాన్ని గురువారం దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోల్డ్ బాండ్ స్కీం కింద కొత్త పథకంలో జమ చేశారు. 4 కేజీల 450 గ్రాములు బంగారాన్ని కాకినాడ దేవాదాయ శాఖ రిజినల్ జాయింట్ కమిషనర్ సురేష్‌బాబు, రాజమహేంద్రవరం దేవదాయ శాఖ జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారిని భవాని సమక్షంలో ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఎస్బిఐ శాఖలో జమ చేశారు.

చంద్రబాబు రాజకీయ సమాధికి తిరువూరులోనే పునాది : నాని

ప్రజాశక్తి-తిరువూరు: చంద్రబాబు నాయుడి రాజకీయ సమాధికి జనవరి మూడో తేదీన తిరువూరులో పునాది పడిందని విజయవాడ ఎంపీ కేసినేని శ్రీనివాస్(నాని) విమర్శించారు. వైసీపీలో చేరిన తరువాత నాని, నలగట్ల స్వామిదాసు తొలిసారిగా వైసిపి నియోజవర్గస్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం తిరువూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ చంద్రబాబు కోసం కోట్ల విలువైన ఆస్తుల్ని అమ్ముకొని నిస్వార్థంగా పనిచేస్తున్న తనపై, 30 ఏళ్ల పాటు చంద్రబాబుకు విశ్వాసపాత్రుడుగా ఉంటున్న నల్లగట్ల స్వామి దాస్‌పై దాడి చేయించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో విజయవాడ పార్ల మెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి కేటాయించలేదన్నా రు. కావాలంటే రికార్డును పరిశీలించుకోవచ్చన్నారు. విజయవాడలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, జగదల్పూర్ నుండి విజయవాడ వరకు హైవే రోడ్డు నిర్మాణం జరిగిందంటే కేంద్రంలో ఉన్న పెద్దల సహకారంతో మాత్రమేనని కేశి నేని స్పష్టం చేశారు. స్వామిదాస్ మాట్లాడుతూ నక్కలు బొనెకలను వెతుకును, కుక్కలు చెప్పులు వెతుకును అంటూ టిడిపి వాళ్లు ఇప్పుడు ఆ పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. భార్యాభర్తలిద్దరం ఉద్యో గాలకు రాజీనామా చేసి టిడిపి కోసం 30 ఏళ్ల పాటు పనిచేస్తే ఎన్నో అవమానాలకు గురిచేశారని స్వామిదాస్ భార్య సుధారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు శీలం నాగనర్సిరెడ్డి, మద్దిరెడ్డి సూర్య నారా యణరెడ్డి, నరెడ్ల వీరా రెడ్డి, భూక్య గనియ, చావల వెంకటేశ్వరరావు, చలమాల సత్యనారాయణ, విసన్నపేట, తిరువూరు ఎంపీపీలు వనజాక్షి, భారతి, నగర పంచాయతీ చైర్పర్సన్ గతం కస్తూరిబాయి పాల్గొన్నారు.

శివాలయం అభివృద్ధికి కృషి : ఎంఎల్‌సి

ప్రజాశక్తి-నందిగామ: శివాలయాన్ని రూ.1.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయం అభివృద్ధిపై డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సి.జి.ఎఫ్. నిధులు రూ.1.30 కోట్లతో శివాలయం అభివద్ధిపై ఆలయ పండితులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డీఈఈ గోపాలకృష్ణరాజు, ఈఈ దుర్గేష్ కుమార్, ఏయస్ సతీష్, ఏఈ కుమార్, ఈవో గంగాధర్, ఆలయ పండి తులు బాల, ప్రసాద్, ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గస్థాయి పోటీలను రెండవ రోజు గురువారం గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరివీధి వెంకయ్య ప్రారంభిం చారు. క్రీడల ప్రత్యేక అధికారి మహ్మద్ హాజీ బేగ్ ఎంపిడిఓ సత్య కుమార్, ఈ.ఓ.పి ఆర్.డి వెంకటేశ్వరమ్మ గన్నవరం నియోజక వర్గ సమన్వయ కర్త ధనియాల నాగరాజు, రిటైర్డ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ముక్తే శ్వరరావు, కె.వి.ఆర్ కిషోర్,బాపూజీ, సచివాలయం సిబ్బంది రాజేష్, బాజీ తదితరులు హాజరైయ్యారు. మహిళా ఖో ఖో పోటీలలో, బాపులపాడు జట్టు విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం జట్టు పై గన్నవరం మహిళా జట్టు గెలిచి జిల్లాకు అర్హత సాధించింది. కబడ్డీ పురుషులు జట్టు విజయవాడ రూరల్ జట్టు పై గెలిచింది.పురుషుల షటిల్ బాడ్మింటన్ లో గన్నవరం మండల జట్టు బాపుల పాడు జట్టు పై గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ఆడుదాం ఆంధ్రలో పోటీల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో తోట్లవల్లూరు మండల టీంపై పమిడిముక్కల మండల టీం విజయం సాధించిందని మామిడిపల్లి సర్పంచ్ ఆముదాల సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం ఆయన మండల అభివద్ధి కార్యాలయం వద్ద మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలో హాకీలో విజయం సాధించిన మామిడిపల్లి టీంను ఆయన అభినం దించారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా అవనిగడ్డలో జరుగుతున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో చల్లపల్లి జట్టు విజయాలను కొనసాగిస్తూ ఫైనల్‌కు చేరుకుంది. గురువారం కోడూరు, నాగాయ లంక జట్లను ఓడించి ఫైనల్ కు దూసుకుపోయింది. కోడూరుపై పన్నెండు పరుగులు తేడాతో విజయం సాధించగా, నాగాయలంకపై తొమ్మిది పరుగులు తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లో గురువారం జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో మండలంలోని వడ్లమన్నాడు కబడ్డీ బాయ్స్ టీం పాల్గొని విజయం సాధించినట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. వారికి ఆ గ్రామ సర్పంచ్ కటికల జ్యోతిలత, ఉప సర్పంచ్ రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు శేషం గోపి, కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు, ఉపాధ్యా యులు అభినందనలు తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు రెండవ రోజు అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. గురువారం నిర్వహించిన క్రికెట్ పోటీలలో నాగాయలంక జట్టుపై చల్లపల్లి జట్టు విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం నిర్వహించిన పోటీలో కోడూరు జట్టుపై 12 పరుగుల తేడాతో విజయం సాధించి గురువారం నాగాయలంక జట్టుపై 9 పరుగుల తేడాలతో విజయం సాధించి చల్లపల్లి జట్టు ఫైనల్ కు చేరుకుంది. ఈ పోటీలను ఎంపీడీవో ఎం మరియాదేవి ఆరు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.



గుడ్లవల్లేరులో...



గన్నవరంలో...



పమిడిముక్కలలో...

'విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందడుగు వేయాలి'


ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందడుగు వేయాలని, చక్కని పాఠ్య ప్రణాళికతో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని నారాయణ విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎస్.శరణి అన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నగరంలోని నారాయణ విద్యా సంస్థల ప్రధాన కార్యాలయంలో స్ఫూర్తిదాయకం పేరుతో విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శరణి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఇందులో ప్రధానంగా స్ఫూర్తిదాయకం



పేరుతో నిపుణులచేత విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో చక్కని ఫలితాలను సాధించడానికి జీవితంలో అత్యున్నతమైన ప్రమాణాలను అందుకవడానికి విద్యార్థి స్థాయి చాలాప్రధానమైనదని అన్నారు. విద్యార్థులకు వారి సబ్జెక్టులకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడంతో పాటు వారిప్రశ్నలకు సందేహాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. సప్తల్తా కారాస్తా పేరుతో విద్యార్థుల భవిష్యత్తు మార్గ నిర్దేశనం కోసం రూపొందించిన కార్యక్రమమని ఇందులో విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కృష్ణాజిల్లాల నారాయణ విద్యా సంస్థల ఏజిఎం మురళీ కిషోర్, అనిల్, హరీష్, ఆర్ అండ్ డి హెడ్ సింహాద్రి, కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ ఆయా శాఖల ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

'ప్రజ్ఞా వికాసం' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-విస్సన్నపేట: ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ అధ్వర్యంలో ప్రజ్ఞా వికాసం పరీక్షకు సంబందించిన గోడ పత్రికను గురువారం విస్సన్నపేట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో



ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోవ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రజ్ఞ వికాసం పేరుతో పబ్లిక్ మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత పరీక్ష పేపర్ తయారు చేయించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ఈ పరీక్ష రాయడం ద్వారా పబ్లిక్ పరీక్షలలో అధిక మార్కులు సాధించడానికి ఉపయోగపడుతుందనిఅన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3:30 వరకు పరీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు. వివరాలకు 9395755525, 9347865059, 919010390290 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య నారాయణ, రాజ రమేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ


ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం గురించి



బాలబాలికలకు సులభంగా అర్థమయ్యే విధంగా తయారుబడిన 26 పేజీల పుస్తకాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, నందిగామ అర్‌డిఒ పి సాయిబాబు, తహసిల్దార్ ఎం.సూర్యారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, అల్లిక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బాబ్‌ఛాన్ యూట్యూబ్ ఛానల్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రజల పక్షాన వారి అండగా నిలబడేందుకే బాబ్ ఛాన్ ఛానల్ స్థాపించడం జరిగిందని మా ఆర్ట్స్



అధినేతలు చింతల రామరావు (బాబి) చింతల రవికుమార్ (చంటి) తెలిపారు. గురువారం గాంధీనగరంలోని స్థానిక రమా ఫంక్షన్ హాల్‌లో బాబ్ ఛాన్ యుట్యూబ్ ఛానల్ లోగోను చింతల శ్రావ్య దీప్తి, చింతల భావన, అడబాల కృష్ణాజీ అవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నుపాటి శ్రీనివాస్, మాజీ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమమహేశ్వరావు మాట్లాడుతూ సామాన్యులకు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరుణంలో ప్రతి వ్యక్తి ఆకాశమే హద్దుగా ఎవరి సత్తా వారు చాటుకునే విధంగా యూట్యూబ్, ట్విట్టర్, వాట్సప్ వంటి ప్రసార మాధ్యమాలు ఉన్నాయన్నారు. విజయవాడ మీడియా రంగంలో పాతిక సంవత్సరాల నుంచి చింతల, బాబి, చింతల చంటి సుపరితమే అన్నారు. ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు చందు జనర్ధన్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో బాబ్ ఛాన్ యూట్యూబ్ ఛానల్ నంబర్ వన్ ఛానల్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆకులు శ్రీనివాసరావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను కొండ శివాజీ, సిపిఎం నాయకులు సిహెచ్.బాబూరావు, కాపు నాడు అధ్యక్షులు గాళ్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీలు ఎన్నిక

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: మైలవరం నియోజకవర్గం జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, మైలవరం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి నియామక పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, మండలం అధ్యక్షులు శీలం బ్రహ్మం ఎర్రబోలు లక్ష్మీనరసింహారావు, పోలిశెట్టి తేజ కష్ణ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల అధ్యక్షులకు అందజేశారు. జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా అన్ని గ్రామాల్లోనూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అక్కల గాంధీ తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రసాదంపాడులోని ఫస్ట్ మెస్సీయా ఫెలోషిప్ ఆధ్వర్యంలో కామినేని హాస్పటల్స్ వైద్యుల నిర్వహణలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, పెద్ద సంఖ్యలో నగర వాసులు హాజరై ఉచిత వైద్య సేవలను పొందారని మెస్సీయా



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

ఫెలోషిప్ కార్యనిర్వాహకులు డాక్టర్ సజ్జా ప్రసాదరావు తెలిపారు. గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో 450 మంది పేదప్రజలకు వైద్య సేవలను అందించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, దంత, కీళ్ల వ్యాధులు, గైనకాలజీ, నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు సాదారణ వ్యాధులకు వైద్య సేవలను అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పలువురు వైద్యులు రోగులకు బిపి, షుగరు, ఇసిజి పరీక్షలను ఉచితంగా నిర్వహించారని తెలిపారు. ప్రముఖ ఆర్థో వైద్యులు డాక్టర్ ప్రమోద్, గైనకాలజిస్టు డాక్టర్ మాధురిక, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ ప్రభు కుమార్, డాక్టర్ జమీల్ అహ్మద్, పల్మనాలజిసేకట డాక్టర్ కిరణ్‌కుమార్, దంత వైద్యులు డాక్టర్ లీలా కృష్ణ మోహన్, వజ్ర కుమార్, డాక్టర్ దివ్య, డాక్టర్ జాషువా, డాక్టర్ చైతన్య, పలువురు పాల్గొని వైద్య సేవలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీయ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు సజ్జా ఎలియాజరు, కన్వీనర్ కోడూరు శ్రీనివాసరావు, పలువురు పాల్గొన్నారు.

28న ఫిట్జీ ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను అందించేందుకు 'ఫిట్జీ' సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన, ఫిబ్రవరి 4వ తేదీన ఫార్చ్యునేట్ 40 పేరుతో ప్రతిభా పరీక్షను నిర్వహించనున్నట్లు సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ వినోద్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని ఫిట్జీ సంస్థ కార్యాలయంలో గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతమైన విద్యార్థులు ఐఐటీలు, ఇతర ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ కళాశాలలకు సిద్ధం కావడానికి వంద శాతం స్కాలర్‌షిప్,తో పాటు ఉచిత హాస్టల్ సౌకర్యం కూడా శిక్షణకు అందించనున్నట్లు తెలిపారు. 9, 11 తరగతుల్లోకి ప్రవేశించే విద్యార్థులకు ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎంపికైన వారికి ఉచిత విద్య, ఉచిత హాస్టల్ సదుపాయం కూడా ఉంటుందన్నారు.

ట్రాక్టర్, బైక్ ర్యాలీలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నందిగామ: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం విజయవాడలో జరిగే ట్రాక్టర్ , బైక్ ర్యాలీనీ జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు పేర్కొన్నారు. గురువారం నందిగామ సుందరయ్య



భవనంలో రైతు కార్మిక సంఘాల సమావేశం జరిగింది. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు జరపకుండా మోసగిస్తుందన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ సకల సంపదలను కార్పొరేట్లకు కట్టబెట్టుతుందన్నారు. అందుకు అడ్డంగా ఉన్నా చట్టాలను అడ్డగోలుగా మారుస్తుందని, 42 రకాల కార్మిక చట్టాలను 4 ట్రేడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుందని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు జరపాలని, మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల రుణమాఫీచేసి రుణవిమోచన చట్టం అమలు జరపాలన. డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, రైతు సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆలయాల అభివద్ధికి పాలకమండలి సభ్యులు కషి చేయాలని ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ఛైర్మన్ గా కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలయ ఆవరణం నందు గురువారం అట్టహాసంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్,



శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దేవస్థానం చుట్టూ గిరిప్రదక్షిణ పునఃప్రారంభంతో పాటు, పంచాయతీ రాజ్ నిధులు రూ. 80 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, సుమారు రూ. 20 లక్షలతో ఘాట్ రోడ్డు నందు రెండు షాపులు, కొండ కింది భాగంలో క్యాంటీన్, బాలాజీ సత్రం నందు రూ. 5లక్షలతో షెడ్డు, రూ.2 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్ తదితర అభివద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. అలాగే మరొక పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు ఆలయాన్ని కూడా రూ. 14 కోట్లతో అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు. డార్మిటరీ, కేశఖండన శాల, కళ్యాణ మండపాలు, ప్రహరీ, డ్రైనేజీ తదితర అభివద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి టి శ్రీరామ ప్రసాద రావు, మున్సిపల్ ఛైర్మన్నా రంగాపురం రాఘవేంద్ర, నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, తుమ్మల ప్రభాకర్ రావు, వట్టెం మనోహర్, పెనుగంచిప్రోలు ఎం పి పి గాంధీ తదిత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సంక్రాంతి బోనస్ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపల్ కార్మికులకు సంక్రాంతి బోనస్ ఇవ్వాలని సిఐటియు ఆద్వర్యంలో గురువారం నందిగామ మున్సిపల్ కమిషనర్ జయరాం కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె సందర్భంగా సంక్రాంతి పండుగ సందర్భంగా కార్మికులందరికీ వెయ్యి రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పిందని, దానికి సంబంధించిన జీవో నెంబర్ 12 విడుదల చేయటం జరిగిందన్నారు. కావున మున్సిపల్ కార్మికులకు సంక్రాంతి కానుక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ కార్యదర్శి డి. సైదా తదితరులు పాల్గొన్నారు.

తొలిసారిగా ప్యాకేజింగ్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పేపరు కారుగేటెడ్, ప్యాకేజింగ్ మెషినరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ సంయుక్తంగా మార్చి 7 నుండి 9వ తేదీ వరకు ప్యాకేజింగ్ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కె.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఈ ప్రదర్శనలో ప్యాకేజింగ్ మెషినరీ పరిశ్రమకు కావాల్సిన అన్ని రకాలైన వస్తువులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. న్యూడిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ కూడా ఈప్రదర్శనలో పాల్గొననుందని పేర్కొన్నారు. వివరాలకు ప్యాకేజింగ్ మెషినరీ కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.


పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: మునగచర్ల శివారు దూలాస్ ట్రస్ట్ కార్యాలయ ఆవరణలో గురువారం అనాధ పిల్లలకు, వితంతువులకు, నిరుపేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పాల్గొని నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. నందిగామ ఎంఎల్ఎ మాట్లాడుతూ తోటి వారికి సహాయపడుతూ, పేదలకు అండగా నిలుస్తూ దూలాస్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు పగిడిపల్లి దేవసహాయం, మణి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుతో ప్రశ్నించే అధికారం : కలెక్టర్

• పలుచోట్ల ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



మచిలీపట్నంలో వృద్ధులను సన్మానిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఓటు హక్కు వినియోగించుకోలేనివారు ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థిని ప్రశ్నించే అధికారం కోల్పోతారని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి జిల్లా పరిషత్ వరకు ప్రజలతో ఓటు విలువ, ప్రాధాన్యత అంశాల నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఓటు హక్కు ఎంత పవిత్రమైనదో ప్రతి ఒక్కరు విధిగా తెలుసుకోవాలన్నారు. పూర్వ కాలంలో ఓటు ద్వారా తమ అభిప్రాయం తెలియజేసే విధానం కేవలం రోమన్ సామ్రాజ్యంలోనే ఉండేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటంగ్ ప్రక్రియ పునాది వంటిదన్నారు. ముఖ్యంగా యువత, విద్యాధికులు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అధిక శాతం గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, అలాగే పట్టణ ప్రాంత ప్రజలు, యువత కూడా ఓటు హక్కును వినియోగించుకుని రాజ్యాంగాన్ని గౌరవించుకుని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కోవాలన్నారు. మన దేశంలో ఓటు వేయని వారూ 30 శాతం మంది ఉంటున్నరన్నారు. రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొనాలన్నారు. ఆరు నెలలపాటు ఒకే చోట వున్నవారికి అక్కడే ఓటు హక్కును కల్పిస్తారన్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకున్న సీనియర్ సిటిజెన్లు బండి లక్ష్మణస్వామి, అంజనీదేవి వేదపల్లి జ్ఞానేశ్వరి, ముదిగొండ శాస్త్రి, ఎండి ఫాతిమా, శాంతి తదితరులను కలెక్టర్ సత్కరించారు. అలాగే జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వ్యక్తత్వపు పోటీలు, చిత్రలేఖనం, రంగోలీ పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా,మచిలీపట్నం ఆర్డిఓ ఎం.వాణి, తహసిల్దార్ శ్రీ విద్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి మెండు సురేష్, డిటి శ్యాంనాథ్ , ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎర్నెస్ట్, పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించు కోవాలని నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి బీ. చంద్రలీల పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం సహాయ ఎన్నికల నమోదు అధికారి, తహసీల్దారు సిహెచ్. నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించడంతో పాటు సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కారించారు. ఎన్నికల విభాగం డెప్యూటీ తహసీల్దారు గోపాలెడ్డి, ఎంఈఓ-2 కమల, పాఠశాల హెచ్ఎం ఎన్. రవీంద్రభవాని తదితరులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో బీఎల్వోలు ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లను సత్కారించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ప్రతి వాటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం సాధ్యమవుతుందని అవనిగడ్డ నియోజకవర్గ ఎలక్ట్రోలార్ అధికారి పి పార్వతి తెలిపారు. గురువారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 14వ జాతీయ ఓటర్స్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్వతి మాట్లాడుతూ ఓటే ప్రజాస్వామ్యానికి మూలం అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరుగురు సీనియర్ ఓటర్లను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎల్‌విఎస్ రామకష్ణ, ఎంపీడీవో ఎం మరియాదేవి, ఎంఈఓలు ఎన్ శివశంకరరావు, అన్నపరెడ్డి పిచ్చయ్య, కళాశాల అధ్యాపకురాలు అన్నపురెడ్డి వీర కుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** వ్యవస్థనే మాఘ్చుకునే వెలుగు చుక్క రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కుని, దానిని సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి పరిపాలన కలుగుతుందని నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ల గోపాలకష్ణ, పంచాయితీ కార్యదర్శి శ్యామలరావు సూచించారు. వీరవల్లి, రంగన్నగూడెంలో గురువారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, వయోవద్ధ ఓటర్లను సత్కరించారు. రంగన్నగూడెంలో కసుకుర్తి సుబ్బారావు, కాట్రు పాపారావులను సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారా యణ, బీఎల్డీ దుర్గాప్రసాద్, నజీమున్నీసా, హెచ్ఎం గ్లోరీ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు. వీర వల్లిలో 5గురు వయోవద్ధ ఓటర్లను పంచాయితీ కార్య దర్శి శ్యామలరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడెబోయిన బాబి, హెచ్ఎం నిర్మల, వీఆర్ఒ శేఖర్, మోర్ల ఆంజనేయులు, ఎంపీటీసీ దూసరి నిర్మల పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి :** ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కు ని వినియోగించుకోవాలని తాసిల్దార్ కూరపాటి నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మోపిదేవిలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం నుంచి కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీగా మోపిదేవి ప్రధాన కూడలి చేరుకుని, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నవీన్ కుమార్, ఎస్సై వీర వెంకట సత్యనారాయణలు ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అవనిగడ్డలో వృద్ధులను సన్మానిస్తున్న దృశ్యం



గన్నవరంలో...



హనుమాన్‌జంక్షన్‌లో...



మోపిదేవిలో...

హరికథా కళాకారిణిగా ఘనమైన కీర్తి

• మచిలీపట్నం వాసి ఉమామహేశ్వరికి పద్మశ్రీ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జన్మించిన ఉమామహేశ్వరికి పద్మశ్రీ వరించింది. ఆమె సంగీతమే జీవితం, కళలే ప్రపంచంగా బతికే నాదస్వర విద్వాంసుల కుటుంబంలో పుట్టారు. బాల్యంలోనే హరికథా గానంలోకి అడుగుపెట్టి ఆబాల గోపాలాన్ని అలరించారు. ఏకైక సంస్కృత హరికథా కళాకారిణి అయిన ఆమెను తాజాగా భారత ప్రభుత్వం సంగీత నాటక అకాడమీ అవార్డుకు ఎంపిక చేసింది. ప్రపంచ వేదికలపై ప్రదర్శనలిచ్చిన ఆమె తెలంగాణ కోడలు. ఆమె పూర్వికులంతా సంగీత విద్వాంసులే. తండ్రి దాలిపర్తి లాలాజీరావు వేములవాడ దేవస్థానంలో నాదస్వర విద్వాంసులు. తల్లి సరోజని గాయని. ఆరేళ్ల వయసులోనే ఉమామహేశ్వరికి తండ్రి సంగీత శిక్షణ మొదలుపెట్టారు. ఇంటి విద్య సరిగా అబ్బదని భైరవభట్లు సుబ్బారావు వద్ద చేర్పించారు. తల్లిదండ్రులకు హరికథలంటే ఇష్టం. ఓసారి కోట సచ్చిదానంద శాస్త్రి హరికథకు ఆమెనూ తీసుకెళ్లారు. ఆయన నలభై రోజులు హరికథ చెప్పారు. అప్పుడు ఆమె వయసు ఎనిమిదేళ్లు. రోజూ ఇంటికి వచ్చిన తర్వాత ఆమె అగ్గిపెట్టెలను చిడతల్లా చేసుకుని హరికథ చెప్పేవారు.



పద్నాలుగేళ్లకే : మచిలీపట్నం రామా నాయుడుపేటలో ఆమె కుటుంబం నివాసం ఉండేది. వారి ఇంటికి దగ్గర్లో చల్లపల్లి రాజావారి మేనకోడలు బలుసు రాజ రాజేశ్వరమ్మకు నివాసం ఉండేవారు. ఉమామహేశ్వరి తాతయ్య, అమ్మ వాళ్ల నాన్న గొప్ప విద్వాంసులు. ఆయన చల్లపల్లి రాజా కుటుంబానికి సన్నిహితుడు. అలా ఆమె సహకారంతో తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో ఏర్పాటు చేసిన హరికథా పాఠశాలలో ఆమె పద్నాలుగేళ్ల వయస్సులో శిక్షణ తీసుకున్నారు. ఐదేళ్లలో సంగీతం, నాట్యం, తెలుగు, సంస్కృతం నేర్చుకున్నారు. ఆతర్వాత రామాయణం, భారతాలను సంస్కృత నాటకం నేర్చుకున్నారు. నటరాజ రామకష్ణ వద్ద ఆంధ్ర నాట్యం నేర్చుకుందామని హైదరాబాద్ వెళ్లిన ఆమె అక్కడే నివాసముండే మరో కళాకారుడు కళాకష్ణను వివాహం చేసుకున్నారు. ఆమె చదువుకునే రోజుల నుంచే హరికథా ప్రదర్శనలు ఇచ్చారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించే 'అంతర్జాతీయ వైదిక సమ్మేళనం'లో పాల్గొని అమెరికా, ఇంగ్లండ్లలోనూ ప్రదర్శనలిచ్చారు. న్యూయార్క్ తెలుగు అసోసియేషన్ 'హరికథా కళాప్రవాహిని' బిరుదుతో సత్కరించింది. కాళిదాస్ అకాడమీ (ఉజ్జయిని) చిత్రకథా సరస్వతి బిరుదు ఇచ్చింది. శంగేరి పీఠాధిపతి అభినవ మాతంగి బిరుదుతో గౌరవించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆమె పేరు నమోదైంది. మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ 'ఏకైక సంస్కృత హరికథా కళాకారిణి' అనే బిరుదును ప్రదానం చేశారు. తెలంగాణలో హరికథకు ప్రాచుర్యం కల్పించినందుకు ఆ ప్రభుత్వం ఆమెను గుర్తించి సంగీత నాటక అకాడమీ అవార్డుకు ఆమె పేరును సూచించింది.



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

బోనస్ ఇవ్వాలని వినతి

పెనమలూరు: వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం సంక్రాంతికి ఇస్తానన్న పండుగ బోనస్ వెయ్యి రూపాయలను వెంటనే ఇవ్వాలని కోరుతూ గురువారం కార్మికులు మున్సిపల్ కమిషనర్. ప్రకాష్ రావుకు ప్రభుత్వ జీవో కాపీని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మూడు రోజుల్లో డబ్బులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కోశాధికారి చెప్పవరపు రత్న కరుణ, మున్సిపల్ సిఐటియు నాయకులు వెంకటరెడ్డి, సిఐటియు మున్సిపల్ నాయకురాలు బుజ్జులు తదితరులు పాల్గొన్నారు.

యోగా గురువు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో ఖాళీగా ఉన్న యోగా గురువు పోస్టుకు ఆసక్తి, అనుభవం కలిగిన పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ టి లక్ష్మీ సౌజన్య అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలోని తేలప్రోలు ఆయుర్వేద వైద్యశాలలో ఖాళీగా ఉన్న యోగా గురువు పోస్టుకు నెలకు 8 వేల రూపాయల వేతనం ఉంటుందని, నెలలో 32 గంటలు పని గంటలు ఉంటాయన్నారు. ఆసక్తి అనుభవం కలిగిన పురుష అభ్యర్థులు వైద్యశాల పనివేళాల్లో సంప్రదించాలన్నారు.

29 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఏపీసిపిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈనెల 29, 30, 31వ తేదీలలో మచిలీపట్నంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు ఈఈ ఎం భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన వార్షిక ఆదాయం అవసరాలు రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నామన్నారు. ఈ ప్రజాబిప్రాయ సేకరణలో విద్యుత్ వినియోగదారులందరూ పాల్గొని వారి అభిప్రాయాలను ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

డంపింగ్ యార్డ్‌కు స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీకి డంపింగ్ యార్డ్ స్థలము కేటాయిం చాలని కోరుతూ గురువారం సర్పంచ్ నిడమర్తి సౌజన్య తాహసిల్దార్ నరసింహా రావుకు వినతిపత్రం సమర్పించారు. ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు కూడా ఉన్నారు. గొల్లన పల్లిలో ఆర్ఎస్ నెంబర్ 88లో రెండు ఎకరాల భూమిని గతంలో కలెక్టర్ కేటాయిస్తూ ఆదేశం ఇచ్చి ఉన్నారని తెలిపారు. సదరు భూమిని చూపించాలని ఆమె కోరారు. చెత్తను పారవేయడానికి గన్నవరంలో స్థలం లేదని, దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నానమ్మ అధికారి దష్టికి తెచ్చారు. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి సహకరించాలని ఆమె కోరారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ సౌజన్య

ఓటర్ల జాబితా రూపకల్పనలో బిఎల్‌ఒల సేవలు భేష్

ప్రశంసా పత్రాలు ప్రదానంలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టీఆర్ జిల్లాలో ఎస్ఎస్ఆర్–2024 ద్వారా దోష రహిత, ఆరోగ్యకర ఓటర్ల జాబితా రూపకల్పనలో క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వో) అందించిన సేవలు గొప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో నిబద్ధతతో భాగస్వాములై, సేవలందించిన 48 మంది బీఎల్‌వోలకు కలెక్టర్ డిల్లీరావు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనకు ఇంటింటి సర్వే, అర్హులైన వారు కొత్తగా ఓటు నమోదు చేసుకునేలా చూడటం, ప్రత్యేక ప్రచార శిబిరాల్లో కీలక భాగస్వామ్యం అందించడం, స్వీప్ కార్యక్రమాల విజయవంతానికి కృషిచేయడంలో బీఎల్‌వోలు కీలకపాత్ర పోషించారని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.మాధురి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్‌పై అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలోని కొంతమంది వంట గ్యాస్ పంపిణీదారులు వినియోగదారుల నుంచి బిల్లులో సూచించిన మొత్తం కంటే ఎక్కువ సొమ్ము డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కాలంలో కొంతమంది వినియోగదారుల నుంచి ఈ మేరకు ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వంట గ్యాస్ సిలిండర్‌కు బిల్లులో ఉన్న మొత్తం కంటే అధికంగా వినియోగదారులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కొందరు గ్యాస్ డెలివరీ బాయ్‌లు, గ్యాస్ ఏజెన్సీ యజమానులు తమ గోడౌన్ నుండి డెలివరీ పాయింట్ దూరంగా ఉన్నందున ట్రాన్స్‌పోర్ట్ చార్జీల కింద అధికంగా చెల్లించాలని వినియోగదారులను డిమాండ్ చేస్తున్నట్లు తెలిసిందన్నారు. బిల్లుపై ఉన్న మొత్తం కంటే అధికంగా వసూలు చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు.

వాస్తవాలకు మసిపూసి !

●వార్డెన్ల డిప్యూటేషన్లపై అధికారి తడబాటు●ప్రజాశక్తి కథనంపై నోరువిప్పిన వైనం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

అడ్డగోలు డిప్యూటేషన్‌పై బిసి సంక్షేమ, సాధికారత అధికారి ఇచ్చిన వివరణలో వాస్తవాలను కప్పిపెట్టే ప్రయత్నాలు చేసినట్లు స్పష్టం అవుతోంది. వసతి గృహ అధికారి డిప్యూటేషన్ ఉత్తర్వులు, ఈ వసతి గృహ విద్యార్థులు గత పదో తరగతి ఫలితాలను పరిశీలించినా ఈ విషయం తేటతెల్లం అవుతుంది. మొవ్వ కళాశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌కు అవనిగడ్డ డిప్యూటేషన్ ఉత్తర్వుల్లోనే సిఫార్సు చేసిన నాయకుని పేరును అధికారి స్పష్టంగా పేర్కొన్నారు. అవనిగడ్డ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబు సిఫార్సు లేఖ ఆధారంగానే బిసి మొవ్వ కళాశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను అవనిగడ్డ బాలికల వసతిగృహానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తున్నట్లు 2024 జనవరి మూడో తేదీన ఇచ్చిన డిప్యూటేషన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొవ్వ వార్డెన్ డిప్యూటేషన్ ప్రాసెస్ జరిగి ఉండలేదంటూ 2013 డిసెంబర్ 18న స్పందన అర్జీ నంబర్ కెఆర్ఐ 202312184కు బిసి సంక్షేమ, సాధికారత అధికారి షేక్ షాహిద్‌బాబు సమాధానం ఇచ్చారు. ఈ సమాధానం ఇచ్చిన 15 రోజుల్లోనే డిప్యూటేషన్ ప్రక్రియను పూర్తి చేయడం వివాదంగా మారింది.

బిసి సంక్షేమ శాఖ పొంతన లేని వివరణ

ఉత్తర్వుల్లోనే ఎంఎల్‌ఎ సిఫార్సులపై స్పష్టత

'బిసి సంక్షేమశాఖలో అడ్డగోలు డిప్యూటేషన్లు' శీర్షికతో ఈనెల 22న ప్రజాశక్తి ఎన్‌టిఆర్, కృష్ణా టాబ్లాయిడ్ మొదటి పేజీలో వచ్చిన కథనంపై బిసి సంక్షేమ, సాధికారత అధికారి షేక్ షాహిద్‌బాబు గురువారం వివరణ ఇచ్చారు. నిబంధనల ప్రకారమే డిప్యూటేషన్ల ప్రక్రియ సాగిందని తెలిపారు. మొవ్వ వసతిగృహ అధికారిని అవనిగడ్డకు డిప్యూటేషన్ ఇవ్వడంతోపాటు కూచిపూడి వసతి గృహ అధికారికి మొవ్వ వసతి గృహ బాధ్యతలు అప్పగించామని, డిప్యూటేషన్లలో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు తమపై లేవని వివరణలో పేర్కొన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం, అవనిగడ్డ వసతి గృహంలోని 15 మంది పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మొవ్వ వార్డెన్‌కు డిప్యూటేషన్ ఇచ్చినట్లు తెలిపారు.

ఉత్తమ ఫలితాలకేనా!

అవనిగడ్డ బాలికల వసతి గృహ విద్యార్థులు గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఐదుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటిలోనూ సీట్లు సాధించారు. గత ఫలితాలను పరిశీలించకుండా ఈ ఏడాది ఉత్తమ ఫలితాలకే మొవ్వ వసతి గృహ అధికారిని అవనిగడ్డకు డిప్యూటేషన్‌పై పంపినట్లు వివరణ ఇవ్వడం గమనార్హం.

గణతంత్ర వేడుకలకు స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ : ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. గురువారం స్టేడియంలో నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి అజయ్‌జైన్, ఏపిఎస్‌పి బెటాలియాన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ బి.శంకర్‌బ్రాత భక్షి, ప్రోటోకాల్ డైరెక్టర్, జిఎడి డిప్యూటీ సెక్రటరీ యం బాలాసుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కంర్, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా తదితరులు పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు రాష్ట్ర గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ పతాకాన్ని ఎగరవేస్తారన్నారు. అనంరతం పోలీస్ పెరేడ్‌ను పరిశీలించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరిస్తారని, అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశం ఇస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.



మొదటిపేజీ తరువాయి

విజయవాడ అభివృద్ధిపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదు

వేశారన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు విజయవాడలో ఒక్క అభివద్ధి పని కూడా చేయలేదన్నారు. ఉండవల్లి కరకట్టను డబుల్ రోడ్డుగా కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ఇంద్రకీలాద్రి దిగువున ఫ్లైఓవర్‌ను పూర్తి చేయలేకపోయారని వివరించారు. రాజధాని కోసమని తీసుకున్న 35 వేల ఎకరాలు మినహా ఉమ్మడి గుంటూరు, కష్ణా జిల్లాల్లోని అన్ని భూములను గ్రీన్‌జోన్ పరిధిలోకి తీసుకొచ్చి వ్యవసాయానికి మినహా దేనికీ పనికి రాకుండా చేశారని విమర్శించారు. తద్వారా సాధారణ ప్రజల భూముల రేట్లు పెరగకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా సింగపూర్ కంపెనీతో బోగస్ పనులు చేశారని అన్నారు. ఆయన హయాంలో రాజధాని కట్టొద్దని ఎవరు చెప్పారన్నారని, రాజధానిలో నిర్మితమైనవి తాత్కాలిక భవనాలని ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. పేదలకు ఇళ్ల స్థలాలిస్తుంటే కోర్టులకు వెళ్లి ఎందుకు అడ్డుకున్నారని సజ్జల ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లోనూ విజయమే లక్ష్యంగా సిఎం జగన్ కొన్ని చోట్ల అందరితో చర్చించి స్వల్ప మార్పులు చేస్తున్నారని తెలిపారు. వాటిని పార్టీ నేతలు అర్థం చేసుకుని ముందుకు వస్తున్నారని వివరించారు. సిట్టింగ్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు భవిష్యత్తులో మరింత ఉన్నతమైన బాధ్యతల్లోకి వెళతారని తెలిపారు. పార్లమెంటు పరిధిలో ఎంపి కేశినేని నానితో కలిసి పనిచేస్తారని, వెలంపల్లి విజయానికి కృషి చేస్తారని అన్నారు. ఎంపి కేశినేని నాని మాట్లాడుతూ సెంట్రల్‌లో ఓ భూ కబ్జాదారుడు ఉన్నాడని, చివరికి స్వాతంత్ర్య సమరయోధుల భూములను కబ్జా చేసే వ్యక్తని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోనూ వైసిపి గెలవబోతోందన్నారు. సెంట్రల్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో గెలిచే మొట్టమొదటి సీటు సెంట్రల్ నియోజకవర్గమన్నారు. వెలంపల్లి గెలుపునకు కషి చేస్తానన్నారు. ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సెంట్రల్‌లో ఎన్నికల సమర శంఖం పూరించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, ఎంఎల్‌సిలు మర్రి రాజశేఖర్, రుహుల్లా, వైసిపి సీనియర్ నాయకులు జూపూడి ప్రభాకర్, వైసిపి తూర్పు, పశ్చిమ, తిరువూరు నియోజకవర్గాల ఇన్చార్జులు దేవినేని అవినాష్, షేక్ ఆసిఫ్, నల్లగల్ల స్వామి దాసు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతూ శ్రీశైలజా రెడ్డి,బెల్లం దుర్గా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

58వ డివిజన్లో పర్యటన

వైసిపి సెంట్రల్ ఇన్చార్జి, ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం 58వ డివిజన్ నందమూరి నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీశైలజా రెడ్డితో కలిసి పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ఇస్తూ ప్రజలతో మాట్లాడుతూ ఈ డివిజన్లో సుమారు రూ.40 కోట్ల మేర అభివద్ధి జరిగిందన్నారు.

వైసిపికి వసంత ఝలక్

ఎన్నికల కోసం నియోజకవర్గాల ఇన్చార్జులను ప్రకటిస్తూ వస్తున్నారు. ఇప్పటికి నాలుగు జాబితాలు వెలువడ్డాయి. కానీ ఇప్పటి వరకు వసంత పేరు ఇంకా ఖరారు కాలేదు. ఇదే సమయంలో వసంతను సిఎం జనగ్ పిలిపించి "నీ పని నువ్వు చేసుకో" అని చెప్పటంతో మళ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన యాక్టివ్ అయ్యారు. కానీ గత 20 రోజుల నుండి ఆయన టిడిపిలోకి వెళున్నారన్న ప్రచారం విస్తతంగా సాగింది. ఈ ప్రచారాన్ని ఆయన కూడా ఖండించలేదు. రెండు రోజుల క్రితం జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. దీంతో వసంత టిడిపిలోకి వెళ్తున్నారని, టిడిపి తరపున మైలవరం నుండే పోటీ చేస్తారని ప్రచారం ఊపందుకుంది. టిడిపిలోకి వెళ్తే తనతోపాటు ఎవరెవరు వస్తారని ద్వితీయ శ్రేణి నాయకులతో మూడు రోజుల క్రితం మాట్లాడినట్లు సమాచారం. అయితే హైదరాబాదులో కె.పి.సారథితోపాటు వసంత కూడా చంద్రబాబును కలుస్తున్నారని జరుగుతున్న ప్రచారం హాట్ టాపిక్‌గా మారింది.

గవర్నరు చేతుల మీదుగా కలెక్టర్ డిల్లీరావుకు పురస్కారం


ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని ప్రజలకు చాటిచెప్పి.. అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో చేర్పించడంలో అందించిన సేవలు అభినందనీయమన్నారు. ఇదేవిధంగా ఎన్నికల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో కతకుత్యులు కావాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు ఎన్నికల ప్రక్రియ కీలకమని.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం కావాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకర, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఈఆర్‌వోలను సమన్వయం చేసుకుంటూ, నిరంతర మార్గనిర్దేశనంతో పారదర్శకమైన ఓటర్ల జాబితాకు రూపకల్పన చేయడంలో కలెక్టర్ డిల్లీరావు చూపిన చొరవ అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లా అధికారులు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలకు అప్పగించిన బాధ్యతలను సమష్టి కషితో సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పురస్కారం లభించిందన్నారు. జిల్లాకు అవార్డును అందించినందుకు గవర్నర్, ఈసీఐ, సీఈవోలకు ధన్యవాదాలు తెలిపారు.

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ



గుడివాడలో...

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గురువారం స్థానిక 28వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మజా మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాకరాల సురేష్, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, పట్టణ కార్యదర్శి పోలాసి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కాటి విశాలి, శొంఠి రామకృష్ణ, పొట్లూరి కృష్ణారావు, జనసేన పట్టణాధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నియోజకవర్గం చిన్నపురం గ్రామంలో బుదవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటిని సందర్శిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రాబోయే తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ, కుంచె నాని, కాగిత గోపాల్ రావు,కాగిత వెంకటేశ్వరరావు, కేశన రమేష్, నరహరిశెట్టి శ్యాం, తలారి సోమశేఖర్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ఆరో వార్డులో టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టనున్న మినీ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం చేశారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టి బాబు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్ బడే సుబ్బారావు, షేక్ బాబావాలి బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని వల్లూరు పాలెం గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలను గురించి వివరించారు. మండల టిడిపి మాజీ అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, చెన్నుపాటి శ్రీధర్, మూడే శివశంకర్, ఈడే వాసు, ఏమినే వెంకటేశ్వరరావు, కొనకాల వాసు, ఉప్పులూరు గోపాలకష్ణ, జుజ్జువరపు సంసోను, పాల్గొన్నారు.



అవనిగడ్డలో...



తోట్లవల్లూరులో..

జనసేనకు గాజు గ్లాస్ కేటాయించడం పట్ల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తు కేటాయించటం చాలా సంతోషకరమైన విషయం అని ఆపార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు తెలిపారు. గురువారం పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో గుర్తు కేటాయించిన కేంద్ర ఎన్నికల సంఘానికి కతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, పార్టీ సీనియర్ నాయకులు మతి సుబ్రమణ్యం, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఆళ్లమల్ల చందు బాబు, కార్యదర్శి అన్నపురెడ్డి ఏసుబాబు పాల్గొన్నారు.



మాదివాడ వెంకటకృష్ణకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల జనసేన పార్టీలో చేరిన మాదివాడ వెంకటకష్ణ నాగాయలంక గ్రామంలో ఐఆర్ఈఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సువార్త మహాసభల్లో వెంకటకృష్ణ పాల్గొని సువార్త సందేశం ఇచ్చారు. సందర్భంగా ఐఆర్ఈఎఫ్ వ్యవస్థాపకులు వెంకటకృష్ణను శాలువాతో సత్కరించారు. అనంతరం దైవ సేవకులు అందరూ వెంకటకష్ణను ఆశీర్వదించారు.

రేపు చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామపంచాయతీలో గల ఆరు పంచాయతీ చెరువులకు మూడు సంవత్సరాలకు అనగా 2023-24 నుండి 2025-26 వరకు చేపల చెరువుల బహిరంగ వేలం పాటలు ఈ నెల 27 వ తేదీ ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యా లయం రంగాపురం వద్ద రెడ్డిగూడెం మండల విస్తరణ అధికారి బొమ్మసాని శ్రీనివాసరావు సమక్షంలో నిర్వహించబడునని పంచా యతీ కార్య దర్శి వై. శివరంగారావు తెలిపారు. వేలము పాటల్లో పాల్గొనదలచిన వారు రూ.5 వేలు డిపాజిట్ కట్టి పాల్గొనాలని తెలిపారు.

'షాదీఖానా నిర్మాణాన్ని అడ్డుకోవడం అమానుషం'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శాంతినగర్ ఎన్నో వివాహాలకు నిలయంగా మారాల్సిన షాదీ ఖానా నిర్మాణాన్ని పలువురు దుష్టశక్తులు వక్రబుద్ధితో ఆలోచించి కోర్టులో వేసి షాది ఖానా శంకుస్థాపన దశ నుండి ముందుకు సాగనివ్వకుండా నిలుపుదల చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ రన్ హుస్సేన్, పట్టణ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్ అన్నారు. జగ్గయ్యపేటలోని వారి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద, ధనిక తారతమ్యాలు లేకుండా ముస్లిం సోదరులు ఘనంగా వివాహం చేసుకోవడానికి షాది ఖానాలు ఉపయోగపడతాయని, పచ్చని జంటలతో కళకళలాడాల్సిన షాది ఖానా నిర్మాణాన్ని ఆరంభ దశలోనే అణచివేయాలని చూడడం సబబు కాదన్నారు. శుక్రవారం జామియా మసీదు నందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోండి : టిడిపి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంలో అక్రమ ఇసుక రవాణాపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ టిడిపి నేతలు అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యదేచ్ఛగా వైసీపీ నేతల ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, ఏటిపట్టు గ్రామాల్లో ఇసుక మాఫియా చెలరేగిపోతున్నారు. రాత్రి పగలు అనక వందలాది ట్రాక్టర్లు లారీలతో ఇసుక దందా జరుగుతుందని, ఆగని అక్రమ ఇసుక రవాణాపై అధికారికంగా అనుమతులు ఉన్నాయా లేవా అంటూ ప్రశ్నించారు. కొమ్మూరి గోపాలరావు, పత్రి చలపతిరావు, పులి సంజీవరావు, కాటేపల్లి సుబ్బారావు, గొర్నేని పిచ్చేశ్వర రావు, మూరకొండ నాగేశ్వరావు, రెంటపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -అవనిగడ్డ (మొవ్వ) : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సుభాకర్, కూచిపూడి ఎస్సై డి. సందీప్ హెచ్చ రించారు. 35వ జాతీయ రోడ్డు భద్రతోత్సవాలు సందర్భంగా గురు వారం కూచిపూడి పోలీస్టేషన్లో మొవ్వ, కూచిపూడి లోని ఆటో యూనియన్ సభ్యులకు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనానికి సంబంధించిన పత్రాలు ఫోర్న్లో ఉంచుకోవాలని అన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాలను నడపరాదని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని వివరించారు. వాహన డ్రైవర్లు ప్రయాణికులతో స్నేహ స్వభావాలతో మెలగాలని, మైన ర్లతో వాహ నాలు నడిపించరాదనే స్పష్టమైన ఆదేశాలను అందజేశారు. ఈ సమావేశానికి 50 మందికి పైగా ఆటోడ్రైవర్లు వాహనదారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు నియోజవర్గ స్థాయి విజేతలకు కేబీఎన్ కళాశాలలో బహుమతి ప్రఃదానోత్సవం జరిగింది. ఈ పోటీల్లో ఐదు రకాల విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు విద్యార్థులకు మెమెంటో సర్టిఫికెట్లు అందించడం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, కేబీఎన్ కాలేజీ ప్రిన్సిపల్ నారాయణ వి. జోనల్ కమిషనర్ రవీంద్ర. ఈ నారాయణమూర్తి సచివాలయాల సెక్రటరీ భాగాల మాస్టర్లు పాల్గొని బహుమతులను అందజేశారు. క్రీడలు ఐక్యత కోసం చెడు అలవాట్లకు దూరంగా శారీర దారుఢ్యం పెంపొందించేందుకు ఉపయోగపడతాయని కార్పొరేటర్ బి సత్యబాబు అన్నారు. ప్రతి ఏడాది ఇటువంటి క్రీడా కార్యక్రమాలు అన్ని స్థాయిల్లో నిర్వహించడం జరగాలని కోరారు. 50వ డివిజన్ నుండి ఐదు అంశాలలో ఫస్ట్, సెకండ్ స్థానాల్లో ఏడు స్థానాలు పొందడం అభినందనీయమన్నారు. కుల మతాలకు , ప్రాంతాలకు , దేశాలకు భాషలకతీతంగా ఐక్యం చేసే క్రీడలను పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.

కృపారావుకు నివాళులు

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడలో గురివిందపల్లి కృపారావు అకాల మరణానికి చింతిస్తూ ఆయన పార్థివదేహానికి పలువురు టిడిపి నాయకులు పూలమా లవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య , బుడ్డాల్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

పిఎఫ్ సౌకర్యం కల్పించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని యుటిఎఫ్ కష్ణాజిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు స్థానిక గుడివాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు చేపట్టాలని, బదిలీలు తక్షణమే చేయాలన్నారు. ఈ కార్యక్రమములో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మి, పట్టణ శాఖ గౌరవ అధ్యక్షులు ఈడే వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కే సతీష్ కుమార్, భాష, రాజేష్, మురళి, శ్రీను, లోలాక్షి, ప్రమీలారాణి, ఆశాబేగం పాల్గొన్నారు.

సుబ్బారావుకు నివాళులు

ప్రజాశక్తి-మొవ్వ : సిపిఎం అభిమాని కొడాలి వెంకట సుబ్బారావు(పేతురు) (96) గురువారం కోసూరులోని వారి స్వగృహంలో అనారోగ్యంతో మరణించారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. సుబ్బారావు.. గుంటూరు బాప నయ్య, పాటూరి రామయ్యల నాయ కత్వంలో కోసూరులో సిపిఎం నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో చురుకైన కార్యకర్తగా పని చేసారు. సుబ్బారావు పార్థివ దేహాన్ని మొవ్వ మండల కార్యదర్శి బొల్లా సుబ్రహ్మణ్యం, జిల్లా కౌలు రైతు సంఘం శీలం నారాయణరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్రాపు పోలి నాయుడు, సిఐటియు పామర్రు మండల కార్యదర్శి ఒడుగు గంగాధర్, సిఐటియు మొవ్వ మండల కార్యదర్శి కాకి రాజశేఖర్,సిఐటియు మండల కమిటీ సభ్యులు సిహెచ్ సుబ్రమణ్యాం తదితరులు సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ ఆయన కుమారుల్లో ఒకరైన కొడాలి శ్రీనివాసరావు మొవ్వ మండల అధ్యక్షులు గాను, ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా, సిపిఎం మొవ్వ మండల కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు.



రజక వృత్తిదారుల సమస్యలపై ఉద్యమం

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

రజకుల అభివృద్ధి, సంక్షేమంపై చర్చించేందుకు ఈనెల 29న తాడేపల్లిలోని ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య పిలుపునిచ్చారు. విజయవాడ సుందరయ్య నగర్ రజక కాలనీలో సంఘం నగర అధ్యక్షురాలు లింగాల నిర్మలమ్మ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో భాస్కరయ్య మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో రజక వృత్తిదారుల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభించిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రజకులపై సామాజిక దాడులు, సాంఘిక బహిష్కరణలు చోటుచేసుకున్నాయని, రజకులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరుతూ పాలక ప్రభుత్వానికి, బిసి సంక్షేమ శాఖ ముఖ్య అధికారులకు, రజక అభివద్ధి-సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్లకు, చైర్మన్లకు అనేక విజ్ఞప్తులు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన రజక అభివద్ధి సంక్షేమ కార్పొరేషన్ కేవలం వైసిపి కార్యకర్తలకు రాజకీయ పదవులు కట్టబెట్టడానికి మాత్రమే ఉపయోగపడిందన్నారు. సంఘం నగర ప్రధాన కార్యదర్శి కోరట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రజక దోబీ ఖానాల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వమే ఇతర అవసరాలకు మళ్లిస్తూ వత్తిదారులను వత్తి నుండి దూరం చేస్తోందని విమర్శించారు. 50 ఏళ్లకే వద్ధాప్య పెన్షన్ పథకం ప్రయోజనాలు రజక వత్తిదారులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ కం ఇస్త్రీదారుల సంఘం నగర నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ తమపై యజమానుల దౌర్జన్యాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అయితే యజమానులే వత్తిదారులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. అనంతరం ఎపి రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.సుబ్బారావు, పాగోలు శ్రీనివాసరావు, స్థానిక నాయకులు భోగిరాల పూర్ణ చంద్రరావు, పార్వతి, కోటేశ్వరరావు, భవానీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భాస్కరయ్య

దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం వైభవోపేతంగా దుర్గమ్మ గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. భక్త జనశ్రేయస్సు కొరకు మరియు ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్చరణలు,



అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందిచే గురువారం ఉదయం 5.55 గంటల సమయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్విహించి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుచే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కష్ణ, చింతా సింహాచలం, కార్యనిర్వాహక ఇంజినీర్, సహాయ కార్యనిర్వాహనాధికారి మరియు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

వన్‌టౌన్, కొత్తపేటలకు నూతన సిఐలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని వన్‌టౌన్, కొత్తపేట పోలీస్‌స్టేషన్లకు నూతన సిఐలను నగర





పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా నియమించారు. వన్‌టౌన్ పీఎస్‌కు డి. దుర్గా శేఖర్ రెడ్డి, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తిప్పా గణేష్‌లు సిఐలుగా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకూ వన్‌టౌన్‌కు పీఎస్‌కు రావి సురేష్ రెడ్డి, కొత్తపేటకు సుబ్రహ్మణ్యం సిఐలుగా పనిచేశారు. ఇప్పుడు వీరి స్థానంలో నూతన సిఐలుగా ఏలూరు రేంజ్‌లో పనిచేసి రెండు నెలలు విఆర్‌లో వున్న డి. దుర్గా శేఖర్ రెడ్డిని వన్‌టౌన్ పీఎస్‌కు, రాజమండ్రి టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐగా పనిచేసిన తిప్పా గణేష్ బదిలీపై విజయవాడ టూటౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు.

ఆసరా పేరుతో మహిళలకు టోకరా : నెట్టెం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నోరు తెరిస్తే అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేస్తున్నాడని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురాం అన్నారు. పట్టణంలోని తన నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రఘురాం, రాష్ట్ర అంగనవాడి టిడిపి ప్రతినిధి ఆచంట సునీత లు మాట్లాడుతూ జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్షకట్టి ఉక్కుపాదం మోపిన జగన్ రెడ్డి ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తాననడం సిగ్గుమాలిన చర్య కాదా అన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ డ్వాక్రా సాధికారిక సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత, టిడిపి అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, గట్టిది ప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, గద్దె రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాల పెంపునకు కృషి చేయాలి : సిఐటియు



ప్రజాశక్తి-విజయవాడ: మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్, పార్క్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న వాటర్, మెకానిక్, పార్క్, స్ట్రీట్ లైట్, ఎలక్ట్రిషన్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా జీతాలు పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మునిసిపల్ కార్మికులు చేసిన సమ్మె కాలం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీలో ప్రధాన భూమిక విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వహిస్తారని అన్నారు. విఎంసిలోని ఆయా విభాగాల్లో పని చేస్తున్న వందలాది మంది కార్మికులకు కూడా జీతాలు పెరిగే విధంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.వెహికల్ డిపో మెకానికులను, పార్కు కార్మికులను పారిశుధ్య విభాగంలోకి మార్చి జీతాలు ఇవ్వాలని కోరారు. అలాగే వాటర్ వర్క్స్ కార్మికులకు స్కిల్, సెమీస్కిల్ జీతాలు ఇవ్వాలని, వీధుల్లో స్ట్రీట్ లైట్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను అప్కాసులో కలపాలని కమిషనర్‌ను కోరారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ కార్మికులకు న్యాయం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్. జ్యోతి బస్, కోశాధికారి స్టీఫెన్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి ప్రవీణ్, టి తిరుపతమ్మ. కష్ణవేణి, జైపాల్ ,పోట్రు శీను, ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.



శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఈ నెల 19 నుండి 21వ తేదీ వరకు రాజస్థాన్‌లోని మాదాపూర్‌లో జరిగిన 18వ జాతీయ జూనియర్ పూమ్ సె కరాటే విభాగంలో శ్రీ చైతన్య కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థిని వై.చంద్రిక నాయుడు రజత పతకం సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ గోకర్ణేశ్వరరావు తెలిపారు. నగరంలోని కళాశాల ప్రిన్సిపాల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో విద్యార్థిని కళాశాల ఉపాధ్యాయులు గురువారం ఉదయం అభినందించారు. భవిష్యత్తులో కూడా పలు పోటీలలో ప్రతిభ కనపరచి పతకాలు సాధించాలని కోరారు. విద్యార్థిని అభినందించిన వారిలో కోచ్‌ఎన్. అంకమ్మరావు, పి.గౌరీశంకర్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నీలిమ, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ టేనర్‌పేట బూస్టర్ వద్ద తాగునీరు సమస్యను సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్ డిమాండ్ చేశారు. టేనర్‌పేట ప్రాంత మహిళలతో గురువారం ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. అనంతరం కలరా హాస్పిటల్ దగ్గర ఉన్న సర్కిల్-1 కార్యాలయం వద్దకు వెళ్లి మున్సిపల్ అధికారులతో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ ర్యక్రమంలో డివిజన్ సమన్వయకర్తలు ఎరుపిల్లా కనకారావు, జిల్లెల్ల అనిల్, ఆకారపు విజయ్ కుమారి, రాళ్లపూడి గోవింద్, చిట్ల సతీష్, టిడిపి నాయకులు గడ్డిపాటి కిరణ్, సిపిఐ నాయకులు రమణబాబు పాల్గొన్నారు.





నగరాభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా నగరాభివృద్ధే లక్ష్యంగా 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ఉండాలని బడ్జెట్ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో తమ ఛాంబర్‌లో నగరపాలక సంస్థ అన్ని శాఖధిపతులతో 2024-25 సంవత్సరపు బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా నగర అభివద్ధి ప్రధాన ధ్యేయంగా 2024-2025 సంవత్సరపు అంచనాలు ఉండాలని శాఖధిపతులతో అన్నారు. దానికనుగుణంగా వివిధ శాఖల్లో కేటాయించిన బడ్జెట్ రాబోవు కాలానికి అవసరమైన బడ్జెట్ గురించి చర్చించారు. అధికారులకు నగరాభివద్ధి పై తగు సూచనలు చేసి, ప్రజాప్రయోజనాల గురించి అవసరమగు పనులకు తగిన బడ్జెట్ ప్రతిపాదనల తో మరోసారి సమీక్ష సమావేశానికి జారీ చేసిన సూచనలు కనుగుణంగా బడ్జెట్ అంచనాల నివేదికను తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) కె శకుంతల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) కెవి సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం ప్రభాకరరావు, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) డి వెంకటలక్ష్మీ, అకౌంట్స్ ఆఫీసర్ కె నరసింహమూర్తి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, సెక్రటరీ కె వసంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామోత్సవం

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని చిలుకూరు వారి గూడెం గ్రామంలో గురువారం సీతారాముల విగ్రహాలను యాత్రికులు పల్లకిపై ఉంచి గ్రామోత్సవం కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ నెల 17వ తేదీ నుండి తొమ్మిది రోజులు పాటు గ్రామంలో వేంచేసి ఉన్న సీతారామాంజనేయ ఆలయంలో రామాయణ ప్రవచనం బూరుగుల కష్ణ కిషోర్ శర్మచేశారు. ఈ సందర్భంగా శాంతి కల్యాణం , గ్రామోత్సవం అనంతరం అన్న దానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విస్సన్నపేటలో ఎంపి పర్యటన

ప్రజాశక్తి-విస్సన్నపేట: కొండపర్వ గ్రామ శ్రీ భ్రమరాంబిక మల్లేశ్వర స్వామిని విజయవాడ ఎంపి కేశినేని నాని, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామి దాస్ గురువారం దర్శించుకున్నారు. అలాగే మండలంలోని పుట్రేల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మారమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.